తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
8 ఫిబ్రవరి 2026
Follow :





# దళితుల ఆత్మగౌరవాన్ని పెంచాం



## అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అనంతగిరి అభివృద్ధి

### కృష్ణా గోదావరి జలాలను వికారాబాద్‌కు తరలిస్తాం

- మూసి ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నాము
- 70 వేల ఉద్యోగాలు కల్పించాం
- మరో 8 ఏళ్ల పాటు అధికారంలో ఉంటాం
- అభివృద్ధి చూసి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయండి
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దళితులకు ఇచ్చిన వాగ్దానం మేరకు వారికి రాజకీయంగా ఉద్యోగకరంగా అవకాశాలు కనిపించి వారి ఆత్మ గౌరవాన్ని పెంచామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని నారాయణపూర్ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తారని కెసిఆర్ మాట తప్పారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితున్ని అత్యున్నత స్థానంలో స్పీకర్ పదవి ఇచ్చి దళితుల ఆత్మగౌరాన్ని పెంచినట్లు చెప్పారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట మర్చిపోయారని విమర్శించారు. అంతేకాకుండా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించి 550 మందికి ఉద్యోగాలు కల్పించామని అందులో దళితులు అధికంగా ఉన్నారని అన్నారు. దళితుల ఆర్థిక రాజకీయ ఎదుగుదలను కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నాడని ఆయన విమర్శించారు. వికారాబాద్ అనంతగిరి ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కీర్తిశేషులు వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ప్రాణహిత చేవెళ్ల రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం కు ప్రాణం పోశారని కోట్లాది రూపాయల ఖర్చు అనంతరం తెలంగాణ ఏర్పాటున తర్వాత అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టులను నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కృష్ణా గోదావరి జలాలను వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ పరిగి చేవెళ్ల వికారాబాద్ ప్రాంతాలకు తరలిస్తే తాగు సాగు నీళ్లతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామల మయ్యేదని అన్నారు. నారాయణపేట

➤లోపలి పేజీలో

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని జన్మదిన వేడుకలు

దర్పుల అశోక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు



లోపలి పేజీలో

## నార్సింగి పిఎస్ పరిధిలో తప్పుదారి వాహనాలపై ప్రత్యేక తనిఖీలు



లోపలి పేజీలో

## దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నార్సింగి పిఎస్ పరిధిలోని వివిధ గేటెడ్ కమ్యూనిటీల నివాసితులు, కార్యాలయం బేరర్లకు దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నార్సింగి ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సబ్ ఇన్‌స్పెక్టర్లు మురళీధర్, మునీందర్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో గృహ సహాయకులు, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఈ-కామర్స్ డెలివరీ బాయ్స్ వేషధారణలో నివాసాల్లోకి ప్రవేశించి నమ్మకాన్ని దుర్వినియోగం చేసి జరుగుతున్న ఇటీవలి దొంగతన ఘటనలపై నివాసితులకు అవగాహన కల్పించారు.



పోలీసులు మాట్లాడుతూ గృహ సహాయకులు, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది పూర్తి గుర్తింపు, చిరునామా వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రతి సేవా సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ చేయించాలని సూచించారు. అలాగే ఈ-కామర్స్ డెలివరీ సిబ్బంది ప్రవేశాన్ని కఠినంగా నియంత్రించడంతో పాటు గుర్తింపు లేని వ్యక్తులను కమ్యూనిటీలోకి అనుమతించకూడదని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఫిషింగ్ కాల్స్, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, ఓటీపీ మోసాలు, డిజిటల్

➤లోపలి పేజీలో

## ప్రజల అశీస్సులతోనే
# 23వ వార్డు అభివృద్ధి

### ఇంటింటా ప్రచారం.. అప్యాయతతో పలకరింపు

- గత పాలకుల నిర్లక్ష్యంపై విమర్శ
- పదవి ఉన్నా లేకున్నా అభివృద్ధికి కట్టుబడతా : పరిమళ రవిందర్



**తాండూరు, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** ప్రజల అశీస్సులు తమపై ఉంటే 23వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తామని బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవిందర్ ధీమాగా పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం 23వ వార్డులో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అప్యాయతతో పలకరించి, తమపై ప్రజల అశీస్సులు ఉండాలని హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధి బాటలో నడిపించడం తమ వంతు పనిగా భావిస్తున్నామని, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నామని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వార్డు అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు ఎవరేవరో వచ్చి వెళ్లిపోతారని, కానీ తాను పదవి ఉన్నా లేకున్నా వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, వార్డు ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**ఉప్పల్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** ఓల్డ్ రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తుల కు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కాపాడుతూ, సంప్రదాయాలకు అనుగుణంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్‌గా షాగా శ్రీధర్, సభ్యులుగా చిట్టికల కృష్ణా, ముదిగొండ అరుణ్ సాయి, శేఖర్ పంతులు, సీమకండ్ల జంగయ్య, శిరీష్ గౌడ్, కాసరేల్ల శేఖర్ రెడ్డి, మెంగ శోభ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి సురేందర్, దేవాదాయ శాఖ అధికారి ప్రణీత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి, మహ్మద్ తౌఫిక్, రఫిక్, మేడిపల్లి విశాల్ రెడ్డి, నామ్ రాజి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, కంది శ్రావణ్ రెడ్డి, బొడ్డు పల్లి రవి, జలీల్ పాషా, శామ్యూల్, ముత్యాల జంగయ్య, ముత్యాల బాబు, పెద్దిరాజు సందీప్ కుమార్, పంతులూరి భాస్కర్, సతీష్ గౌడ్, విజయ్, కె స్వామి, కాశీం గౌడ్, నాగమల్లయ్య, కాశమల్ల శంకర్, శంకర్ గౌడ్, బెస్త భాస్కర్, చింటూ, సచిన్, మెంగా రవి, సంతోష్, పెంటయ్య, యాదగిరి రెడ్డి, జంగా రెడ్డి, సంధ్య రాణి, అంబిక, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్‌లోని శారదా నగర్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, పెండింగ్ సమస్యలపై వారు చర్చించారు. ప్రజల విశ్వాసమే తన బలం, ఎప్పటికీ ప్రజాసేవలో ముందుండి శారదా నగర్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని కార్పొరేటర్ తెలిపారు. నూతన కార్యవర్గం నాయకత్వంలో కాలనీ మరింత పురోగతి సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రదీప్ రావు, మధు సుధన్, నాగేశ్వరరావు, లక్ష్మీ వీరన్న, రామకృష్ణ, అన్నపూర్ణ, వైశాలి, యాదవ రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్(మున్నా) జన్మదిన వేడుకలు

**నిజాంపేట్ ఫిబ్రవరి 7(జనంసాక్షి):** నిజాంపేట్ సర్కిల్ రాజీవ్ గాంధీనగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్(మున్నా) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన శుభ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ హాజరై మహేందర్( మున్నా) కు ఘనంగా సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాదరయ్య, మల్లేష్, పూజారి, సలీం ,నిజాంపేట్ సర్కిల్ యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్, చెన్న కేశవ్, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల కాలనీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తిరుమల కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలు, అవసరాలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. తన పదవీ కాలం మరి కొద్ది రోజు లలో ముగియనున్నప్పటికీ, ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ కొనసాగుతాయని, సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని వారు హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి, లీగల్ అడ్వైజర్ మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ మాధగోని రమేష్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ జె.జె.రెడ్డి, కోలా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు వీరస్వామి, దేవోజి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరభద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, యాదగిరి, కోశాధికారి పుల్లారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే నా ధ్యేయం

కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర బ్యాంక్ కాలనీలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నూతన సీసీ రోడ్ల పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపా యాలు అందించడమే తమ ప్రధాన ధ్యేయమని వారు తెలిపారు. రోడ్ల నిర్మాణం లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా దృఢంగా పనులు చేపడుతున్నామని వారు చెప్పారు. డివిజన్‌లో ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా దశలవారీగా పనులు కొనసాగుతున్నాయని వారు వెల్లడిం చారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని అధికారులకు వారు సూచించారు. కాలనీ ప్రజలు కార్పొరేటర్ కి కృతజ్ఞ తలు తెలుపుతూ, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోటేశ్వ రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

# సౌమ్యుడు సాయప్పను ఆశీర్వదించాలి

- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శిలాఫలకాలికే పరిమితం
- మాటలుకాదు...చేతల ప్రభుత్వం కాంగ్రెస్
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు ఫిబ్రవరి 7(జనంసాక్షి):** సౌమ్యుడు సాయప్పను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం 8వ వార్డు ఇందిరమ్మ రాజీవ్ కాలనీలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కౌన్సిలర్ అభ్యర్థి సాయప్పకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కాలనీ అబివృద్ధి అమడదూర మన్నారు. వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక ఈగల్ టిమ్ తో నిఘాపెట్టామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కాలనిలో ఇండ్లకు సున్నం వేయించేందుకు కూడా చేతకాలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి సాయపను ఆశీర్వదిస్తే వార్డులో మౌలిక వసతులు కల్పిస్తామని వెల్లడించారు. అదేవిధంగా .రోడ్ల పై ప్రత్యేక చర్యలు.పాఠశాల అబివృద్ధి, సిసిరోడ్లు ,డ్రైనేజీ, మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శిలాఫలకాలికే పరిమితమైందని విమర్శించారు. దద్దమ్మల పాలనలో వసతులు కరువైయ్యాయని మండిపడ్డారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అబివృద్ధి పరుగులు తీయిస్తున్నామన్నారు.కంకణ బద్దులై వచ్చా....చీడపురుగులను ఎరిపరేస్తామని తెలిపారు.నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో మల్లన్న స్వామి రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7(జనంసాక్షి):** మణికొండ బీరప్ప దేవాలయం, గండిపేట మండలం, శ్రీశ్రీశ్రీ మణికొండ మల్లన్న స్వామి, శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుండి 10, 2026 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బి. జైహింద్ రావు, అధ్యక్షులు చిలుకూరి బీరప్ప లు తెలిపింది. ఈ సందర్భంగా పలు పూజా కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. ఫిబ్రవరి 7న గంగకు పోవుట, మల్లన్న ఒగ్గు కథ, ఫిబ్రవరి 8న మల్లన్న లగ్నం, అన్నప్రసాద వితరణ, అగ్నిగుండం తొక్కుట, వలకీ సేవ, ఒగ్గు కథ, ఫిబ్రవరి 10న ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, సాయంత్రం బోనాలు జరుగుతాయి. ఆలయ పూజారి కొత్తలంక నాగబాబు శర్మ ,ఒగ్గు కళాకారులు ఒగ్గు పాపయ్య యాదవ్ వారి బృందం బద్దల్ శ్రీకాంత్ బుద్ధల్ శ్రీధర్ కుటుంబ సభ్యులు అన్న సంతర్పణ చేయనున్నారు. ఈ కార్యక్ర మాన్ని బీరప్ప మల్లన్న దేవాలయ కమిటీ, కురుమ సంఘం, మణికొండ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు. కమిటీ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి ఈ. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఈ దైవ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

కొడంగల్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక



**బొంరాస్ పేట,దుద్యాల (జనంసాక్షి):** దుద్యాల మండలం చిల్ముల్ మైలారం గ్రామంలో శనివారం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రమాబా యి అంబేద్కర్ 129వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.అనంతరం వికారాబాద్ జిల్లా ఇన్చార్జి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ కోడంగల్ అసెంబ్లీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడుగా ఎర్ర కృష్ణ(అమ్లికుంట), ఉపాధ్య క్షు డిగా మ్యాతరి శ్రీనివాస్ (చిల్ముల్ మైలారం),ప్రధాన కార్యదర్శిగా బొంబాయి తిమ్మప్ప(ఈర్లపల్లి),కోశాధికారిగా అంజిలప్ప (పాటిమీది పల్లి), అసెంబ్లీ ఇన్చార్జిగా కాశీనాథ్(నాజ్ ఖన్ పల్లి)ను ఎన్నుకోవడం జరిగింది.చిల్ముల్ మైలారం గ్రామ నూతన అధ్యక్షుడిగా అంజిలప్పను నియమించారు.ఈ కార్యక్రమంలో బీఎస్సి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు యువకులు పార్టీలో చేరారు.

## ఉప్పల్ భగాయత్‌కు శుభవార్త
### అభివృద్ధి పనులకు బారీగా నిధుల మంజూరు



**ఉప్పల్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** ఉప్పల్ భగాయత్ పరిధిలోని భగాయత్ హె చ్ఎండీఏ లే అవుట్‌కు ప్రభుత్వం కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి కోసం 19 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరు పత్రాలను శనివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పరమేశ్వర్ రెడ్డిగారితో కలిసి కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి భగాయత్ కాలనీవాసులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భగాయత్ లే అవుట్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కాలనీ వాసులకు అవసరమైన క్రీడా సదు పాయాలు, సామాజిక వసతులు, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ట్లు చెప్పారు.మంజూరైన పనులు, నిధుల వివరాలులే అవుట్ లో ఆధునిక సదుపాయాలతో కూడిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి తొమ్మిది కోట్ల ఎనభై లక్షల రూపాయలు మంజూరయ్యాయి.కమ్యూనిటీ సెంటర్ భవన ం, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు కంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆరు కోట్ల రూపా యలు కేటాయిం చారు. అలాగే ఓపెన్ జిమ్, పిల్లల ఆట స్థలం అభివృద్ధి, వాచ్‌మెన్ గది నిర్మాణం, పచ్చదనం ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టను న్నారు.లే అవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణ కోసం కంపౌండ్ వాల్స్ నిర్మాణా నికి మూడు కోట్ల పది లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ కార్యక్ర మంలో శ్రీనివాస్ రావు, గోనె అర్జున్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఈగ సంతోష్ ముది రాజ్, పూజల ప్రభాకర్, శ్రీహరి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రావు, బాల య్య, శ్రీధర్ రెడ్డి, వినోద్, సప్తగిరి రెడ్డి, సోమ్ జంగయ్య, గౌరిగ రాజేం దర్, సోమ్ బాల్ రాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ ఉప్పరపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటే శ్వర స్వామి కళ్యాణ మహోత్సవం దేవాలయ వ్యవస్థాపకులు, ఆలయ ధర్మకర్త సామ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, విష్వక్సేన పూజ, స్వామివారికి అభిషేకం, ఋత్విక్ వరణం, రక్షా బంధనం, అగ్ని ప్రతిష్ట, ధ్వజా రోహణం, అర్చన, సహస్రనామార్చన, ఎదురు కోళ్లు ఉత్సవాలు నిర్వహిం చారు. అనంతరం విగ్రహాల ఊరేగింపు కార్యక్ర మాలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమంలో ఉప్పరపల్లి తో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరిన ఏర్పుమల్ల శివస్వాములు

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన 20 మంది శివ స్వాములు గత 41 రోజులుగా నిష్ట నియమాలతో పూజలు నిర్వహించి శనివారం గ్రామం నుండి శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.అంతకుముందు స్థానిక శివాలయంలో ఇరుముడులు కట్టుకొని శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు కుటుంబ సభ్యులు శివ స్వాములను సాగనంపారు.



# వైభవంగా పూల దినోత్సవ వేడుకలు




### ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

**తాండూరు ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో వైభవంగా పూల దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం పూల దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులు రంగురంగుల , ఆకర్షణీయమైన అభ్యాస అనుభవాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థు లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం సంతోషకర మన్నారు. ప్రదర్శనకు దోహదపడిన పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదా యం అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధం గా ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉపాధ్యాయు లు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులచే మనోహరమైన నృత్య ప్రదర్శన తిలకించిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.




## దక్ష జూనియర్ కళాశాలలో ఐఐటి,జీ, నీట్ ప్రవేశ పరీక్షల బోధన కోర్సుల ప్రారంభం



**శామీర్ పేట్, జనవరి 7(జనంసాక్షి):** అలియాబాద్ చౌరస్తాలో గల దక్ష జూనియర్ కళాశాలలో ఐఐటి, జీ, నీట్ ప్రవేశ పరీక్షల కోసం నిపుణులైన అనుభవం కలిగినటువంటి అధ్యాపకులతో, విద్యార్థులు సునాయాసంగా ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించే విధంగా బోధనా కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం 2026-27 నుండి మొదలుపెట్ట నున్నట్టు దక్ష విద్యాసంస్థల కరస్పాండెంట్ శివ శంకర్ మరియు అకాడమిక్ డైరెక్టర్ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జీ, నీట్ కార్యక్రమంను లాంచ్ చేశారు.పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ పరీక్షల్లో మానసిక ఒత్తిడికి లోను కాకుండా మెరుగైన ఫలితాలను రాబట్టడానికి కావలసిన విషయాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చర్చించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను తమ పిల్లలకు అందిస్తున్నందుకు దక్ష విద్యాసంస్థల పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేసి, నూతనంగా ప్రవేశపెడుతున్న కోర్సుల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బిసి బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ
### తనిఖీ చేసిన బిసి సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్, బి.కేశురామ్



**కొందుర్గు (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలకేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్‌ను శనివారం రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.కేశురామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని గదు లు, పరిసరాల పరిశుభ్రతను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల కు అందుతున్న కనీస సౌకర్యాల గురించి ఆరాతీశారు. విద్యార్థులకు ప్రభు త్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతుందో లేదో తెలుసుకోవడానికి వంటశాల , స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉం టున్న విద్యార్థులతో మాట్లాడి,కి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చదువుపై శ్రద్ధ వహించాలని విద్యార్థులకు సూచించారు. హాస్టల్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని విద్యార్థుల సంక్షేమం విష యంలో నిర్లక్ష్యం వహించరాదని హాస్టల్ సిబ్బందిని వార్డెన్‌ను ఆదేశించారు. ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని స్పష్టం చేశారు.

## భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధి లోని ముదిరాజ్ కాలనీలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని, నాణ్యతను స్వయంగా పరిశీలించి, పనులు వేగవంతంగా, ప్రమా ణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. కాలనీలో ఇప్పటి వరకు భూగర్భ డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త పైప్ లైన్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందిం చడం తమ బాధ్యత అని వారు అన్నారు. డివిజన్‌లో ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, సూపెర్వైసోర్ బాలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పురపోరులో.... బిఆర్ఎస్ జోరు
### దీప నర్సింహులుకు మద్దతుగా ఆర్తి రెడ్డి ప్రచారం



**తాండూరు ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్యణం లోని సాయిపూర్‌లో బిఆర్ఎస్ జోరందుకుంది. ఓ వైపు భర్త నర్సింహులు బిఅరెస్ చైర్మన్ అభ్యర్థి 10వ వార్డ్‌లో తనదైన శాలిలో ప్రచారంలో దూసుకు పోతున్నరు..భర్త అడుగుజాడల్లో సతీమణి దీప నర్సింలు కూడా 9వ వార్డ్‌లో సొంతవాలే కాంగ్రెస్ పార్టీ నుండి ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ తమ ఇలాకగా ఉన్న సాయిపూర్ 9వ వార్డ్ లో ప్రచారంలో దూసుకుపోతు మళ్ళీ 4వ సారి పట్లోళ్ల నర్సింహులు కుటుంభానికే ప్రజలు పట్టంకట్టే విదంగా సాయిపూర్ ప్రజల నుండి వస్తున్న స్పందనతో తిరుగులేని విదంగా భారీ మెజారిటీతో గెలుస్తమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారపర్వంలో భాగంగా శనివారం నాడు 9వ వార్డ్ లో రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి బిఅరెస్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేసి దీప నర్సింహులు ను గెలిపించాలని ఆమె ఇంటిఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

# శేరిలింగంపల్లికి 10.38 కోట్ల ప్రత్యేక నిధులు... అభివృద్ధి పథమే అంతిమ లక్ష్యం"

### పిఏసి చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయింపజేస్తూ ప్రగతి పదంవైపు అద్భుతంగా పరుగులెత్తించడమే తన ప్రధాన కర్తవ్యం అని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధి గచ్చిబౌలి డివిజన్ లోని ఆయా కాలనీలలో 10 కోట్ల 38 లక్షల 50 రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు, వరదనీటి కాల్వ నిర్మాణం పనులకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం స్మశాన వాటిక, థీమ్ పార్క్ ఓపెన్ జిమ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహార్ కాలనీ, నల్లగండ్ల విలేజ్, హుడా కాలనీ, సాయిరాం కాలనీ, డైమండ్ హైట్స్, గోపన్ పల్లి తండా, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ, గౌలిదొడ్డి, కేశవ నగర్, నానక్ రామ్ గూడ, ఖాజా గూడా, మధురానగర్, రాయదుర్గం, వినాయక్ నగర్ తదితర కాలనీల పరిధిలో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ పనులకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు, స్మశాన వాటిక, థీమ్ పార్క్, ఓపెన్ జిమ్ వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం హర్షించదగ్గ విషయమని పిఏసి చైర్మన్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త కాలనీల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ప్రజల సౌకర్యార్థం 10.38 కోట్ల 50 వేల రూపాయల ప్రత్యేక నిధులను వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, తద్వారా డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పనకు తోడు అభివృద్ధిలో అగ్రతాంబూలం అందుకోవడానికి మార్గం సుగమమవుతు ందన్నారు. ప్రతిబస్తీ, కాలనీ, అసోసియేషన్ ల పరిధిలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అరికెపూడి గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు 16 వందల యాభై కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసాను వ్యక్తం చేశారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఎట్టి పరిస్థితు ల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అరికెపూడి తేల్చి చెప్పారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సిసి రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్దే తారక మంత్రంగా జపిస్తానన్నారు. త్వరి తగతిన పనులు పూర్తిచేసి సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని, సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీని ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికై అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, గచ్చిబౌలి డివిజన్ ను మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# గాంధీలో చికిత్స పొందుతూ
# గుర్తు తెలయని వ్యక్తి మృతి



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** తార్నాక చౌరస్తాలో అపస్మా రక స్థితిలో ఉన్న వ్యక్తిని పోలీసులు గాంధీ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన లాలాగూడ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి...ఈనెల 3న ఓ 45ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి అపస్మా రక స్తితిలో తార్నాక చౌరస్తా వద్ద ఫుట్పాత్ పై పడి ఉన్నాడని స్టానికు లులాలాగూడ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీ సు లు అతన్ని వైద్యం కోసంగాంధీ ఆసుపత్రికి తర లిం చారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి ఈ నెల 5న మృతి చెందాడు. అయితే ఆ వ్యక్తికి సం బంధీకులు ఎవరూ రాకపోవడంతో పోలీ సులు ఆ డెడ్ బాడీని గాంధీ మార్చురిలో భ్రద పరిచారు . మృతుడి వయస్సు 40నుంచి 45ఏళ్ల వరకు ఉంటుందని, సంబందీకులు ఎవరైనా గుర్తిస్తే తమను సంప్రదించాలని లాలాగూడ పోలీసులు తెలిపారు.

# మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో చోరీ

**శంకర్ పల్లి, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మాణికేశ్వరి మాత ఆశ్రమంలో చోరీ జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి...రోజు మాదిరిగానే పూజారి చిత్తనూరి రాజలింగం శుక్రవారం రాత్రి 10 గంటలకు తాళం వేసి వెళ్లగా మరుసటి రోజు శనివారం ఉదయం 7 గంటలకు వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉంది.లోపలికి వెళ్లి చూడగా గుడి హుండీలో ఉన్న 10-20 వేల రూపాయలు , నాలుగు పెద్ద దీపాలు గుర్తుతెలియనే దుండగులు దొంగిలించటంతో పూజారి పోలీసు వారికి సమాచారం అందించారు.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోగల భవాని నగర్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి బి.అరుంధతి భర్త శ్రీనివాస్ వయస్సు 48 సం. (06-02-2026) నాడు అనగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల కు శ్రీశైలం దైవదర్శనానికి వెళ్లగా రాత్రి సమ యంలో గుర్తు తెలియని దుండగులు తాళం విర గొట్టి ఇంట్లో ఉన్న సుమారు కేజీ వెండి, నాలుగు తులాల బంగారం 15,000/- రూపా యలు దొంగిలించటంతో బాధితురాలు శనివారం రోజు అనగా (07-02-2026) శంకర్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితురాలు ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

# చిన్న అనంతగిరిలో మహాశివరాత్రి
# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7(జనంసాక్షి):** చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాల వాల్ పోస్టర్‌ను సంఘం అధ్యక్షులు మోంద్ర నర్సింహా అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి ప్రాచీనమైన అనంతగిరి శివాలయం లో ప్రతి సంవత్సరం లాగేనే మహాశి వరాత్రి పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించబడునని, శివరాత్రి మరుసటి రోజు భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగునని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శివ అనుగ్రహ కృపకు పాత్రులు కాగల రని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్, రావుల గండయ్య, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, మోంద్ర అయిలయ్య, పెంటల సుధాకర్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.



# సాహోరే..... సాహూ శ్రీలత లక్ష్మీ కాంత్

### 24వ వార్డును ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తా
### 24వ వార్డు ప్రజల ఆశీస్సులు నిండుగా
### 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సాహూ శ్రీలత లక్ష్మీకాంత్



**తాండూరు ఫిబ్రవరి 7(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ వార్డు ప్రజలతో మమే కమై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ని 24వ వార్డులో భారతీయ జనతా పార్టీ 24వ వార్డు అభ్యర్థి సాహుశ్రీలత లక్ష్మీ కాంత్ తన శైలిలో ప్రచారం కొనసాగించారు.వార్డు ప్రజలతో అప్యాయతతో పలకరి స్తూ ముందుకు సాగుతున్నారు.వార్డు అబివృద్ధి చెందాలంటే తనను అశీర్వదిం చాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అనేక విదాలుగా వార్డును అబివృద్ధి లో పరుగులు పెట్టించామన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అబివృద్ధి చేస్తామన్నారు. అమలు కాని హామీ లతో కాంగ్రెస్, అబద్దపుమాటలతో బిఆర్ ఎస్ కొనసాగుతుందన్నారు. విటన్నింటిని దృష్టిలో పెట్టుకుని తనను అశీర్వదిం చాలని విజ్ఞప్తి చేశారు.24వ వార్డును ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తామ న్నారు. పార్టీ లకు అతీథంగా 24వ వార్డును అబివృద్ధి పరిచామన్నారు. నా వార్డు ప్రజలకు అంతా తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల శాఖ మాధ్య అధ్యక్షుడు ఎల్ లక్ష్మారెడ్డి
## బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మోమిన్ పేట ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** సొంతగూటికి మోమిన్ పేట్ బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు యల్ లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబెర్ రాజు శ్యామ్ చింటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుభాష్ గౌడ్ ఆధవర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ సమక్ష్యం లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మండల సర్పంచ్ ల సంగం అగ్యక్షులు సురేందర్ ఏరాజ్ పాషా చంద్రకాంత్ మైపాల్ బాబా బి రాజు అరుణ్ షానవాజ్ ప్రభాకర్ మొగులయ్య తదితరులు ఉన్నారు.

# 12 నుండి 16 వరకు పోలేపల్లి

## ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల చేసిన తిరుపతి రెడ్డి



**బొంరాస్ పేట, దుద్యాల ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దుద్యా ల మండలం పోలేపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుండి 16 వరకు జరగనున్నాయి.మినీ మేడారంగా పేరుగాంచిన ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి గోడ పత్రికను ఆవిష్కరించారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చటి వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుటి శేఖర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలలో భాగంగా**

ఈనెల 12న రాత్రి 9 గంటలకు పల్లకి సేవ, 13న సాయంత్రం 4 గంటల కు సిడే లాగుట, 14న సాయంత్రం రథోత్సవం( తేరులాగుట) 15న అమ్మకి ప్రత్యేక పూజలు,16న అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు జరగనున్నాయి.

# ఇబ్రహీంపట్నం: బీజేపీ గోడ పత్రికలు
# చించారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఇబ్రహీం పట్నం మున్సిపల్ ఎన్నిక ల్లో 7వ వార్డు బీజేపీ అభ్యర్థి సంతోష్ కుమార్ సీతారా ంపేటలో వారి పార్టీకి సంబంధించిన ప్రచార గోడ పత్రికలను చించివేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజల్లో వారికి వస్తు న్న స్పందనను తట్టుకోలేక బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇలాంటి చర్యలకు పాల్పడ్డాయని ఆరోపిం చారు.పోలీసులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని తెలిపారు.

# కాంగ్రెస్,బిజెపి అరాచక పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి

### ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పట్టం కట్టండి

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**ఆమనగల్ ఫిబ్రవరి 07(జనంసాక్షి):** ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.ఆమనగల్ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి లో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార భాగంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి రాము,తో కలిసి 4వ వార్డులో కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్,15 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎంగలి భాగ్యలక్ష్మి,లను అత్యధిక మెజార్టీతోటి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి, కార్పొరేటు వ్యాపారవేత్తల కు తొత్తుగా మారిందని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రెండు సంవత్సరాల కాలం గడిచిన ఇచ్చిన హామీలు అమలు పరచలేదని విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు,100 రోజుల్లో అమలు పరుస్తామని 420 హామీలను ఇచ్చి సబ్బండ వర్గాలను మోసం చేసిందని తెలిపారు.ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు లేదని ఆయన అన్నారు.ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ బిజెపి నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ,జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహీమన్,సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్,బిఆర్ఎస్ నాయకులు పత్యా నాయక్,మహేష్ నేత,పాండు,వార్డు సభ్యులు యాదయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య ముందస్తు అరెస్ట్



**బొంరాస్ పేట,దుద్యాల ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వస్తున్న నేపథ్యంలో శనివారం దుద్యాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్యను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

# ఆశీర్వదించండి-అభివృద్ధి చేసి చూపిస్తా

### 14వ వార్డు లో కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన..

### ఆదరించి గెలిపిస్తే..వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా...కాలే మల్లయ్య..



**ఆమనగల్ ఫిబ్రవరి07(జనంసాక్షి):** ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి.అందులో భాగంగా మున్సిపాలిటీలోని 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కాలే మల్లయ్య ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది.వార్డులో నెలకొన్న సమస్యలపై క్షుణంగా ప్రజల అభిప్రాయాలతో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలే మల్లయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు .రేవంత్ రెడ్డి సర్కార్ లో సబండ వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి సహకారంతో 14 వ వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు.వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కంకణం కట్టుకొని జననిరాజనం పలుకుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు ఇంచార్జ్ లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,కొత్తపల్లి సర్పంచ్ శేఖర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డేవిడ్, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

## 9 కేసుల ఛేదన... 12 మంది నిందితుల అరెస్టు

Abstract

| Sl. | Modus Operandi | No. of Cases | No. of Arrests |
|---|---|---|---|
| 1 | Trading Fraud | 5 | 7 |
| 2 | Job Fraud | 2 | 3 |
| 3 | Part Time Job Fraud | 1 | 1 |
| 4 | Matrimony Fraud | 1 | 1 |
| | TOTAL | 9 | 12 |

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి సైబర్ క్రైమ్ విభాగం పోలీసు అధికారులు 2026 జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించడం జరిగింది. ఇందులో భాగంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ విభాగం డిసిపి టి. సాయి మనోహర్ శనివారం నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవి కావడం గమనార్హం అన్నారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు తాము గుర్తించడం జరిగిందని డిసిపి వివరించారు. ఇదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని ఆయన తెలిపారు. సదరు కేసుల ద్వారా ఇప్పటివరకు మొత్తం కోటి 4 లక్షల 17వేల 82 రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని డిసిపి అభివర్ణించారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ప్రధానంగా 22.80 లక్షల రూపాయల వర్త్ కలిగిన జాబ్ ఫ్రాడ్ కేసు ఉందని తెలిపారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సి లో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి 20 లక్షల 80 వేల రూపాయలను తీసుకొని మోసం చేయడం జరిగిందని, ఈ క్రమంలో నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేసినట్లు డిసిపి వెల్లడించారు. డబ్బు తీసుకున్న తర్వాత ఓవైపు అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా మరోవైపు రీఫండ్ కూడా చేయకుండా డబ్బులు చెల్లించిన వారి విషయంలో చివరకు స్పందించడం కూడా మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్, సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు అధికారులు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నిందితులు మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాల కు మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. ప్రజలు ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడి యా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల విషయాల్లో ఎంతో అప్రమత్తంగా ఉండాలని డిసిపి టి. సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగ దరఖా స్తులు, ఇంటర్వ్యూలు లేదా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తుగా చేయవని గుర్తుంచు కోవాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు లేదా చెల్లిం పులు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా సంబంధిత హెచ్‌ఆర్ విభాగాల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని ఆయన ఉద్యోగార్థులకు సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టూ వీలర్స్ మెకానిక్‌లకు అండగా ఉంటా..బిఎల్ఆర్




**కాప్రా, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** టూ వీలర్ మెకానికులకు అండగా ఉంటా నని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్ఎంఆర్ మూ డవ వార్షికోత్సవ వేడుకలను చర్లపల్లి సిఐఎ ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమంతో పాటుగా సామాజిక స్పృహతో పని చేస్తానన్నారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకా రాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. టు వీలర్ మెకానిక్ లకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతా నన్నారు. హెచ్ఎంఆర్ భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కేటాయిం చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే ట్రాఫిక్ పోలీసులతో ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఉన్నతాధికారులతో మాట్లాడి ఇబ్బం దులు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన మెకానిక్ రవి కుటుంబానికి హెచ్ఎంఆర్ ఆధ్వర్యంలో సమకూర్చిన నాలుగు లక్షల రూపాయలను మరణించిన రవి కుటుంబ సభ్యులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. సామాజిక భావనతో ఆపదలో ఉన్న తోటి మెకానిక్ కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన హెచ్ఎంఆర్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలోహెచ్ఎంఆర్ అధ్యక్షుడు జి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏ నరేందర్ యాదవ్,కోశాధికారి యం మైపాల్ రెడ్డి,ఉప కార్యదర్శి డి శ్రీనివాస్, మహేందర్ చారి పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల మానవత్వానికి సలాం

### గద్దను రక్షించిన బేగంపేట ట్రాఫిక్ పోలీసులు

**సికింద్రాబాద్ (జనంసాక్షి) :** బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో చెట్టు కొమ్మలకు కట్టిన నిషేధిత మాంజాలో చిక్కుకున్న గద్దను ట్రాఫిక్ పోలీసులు సకాలంలో రక్షించారు. విషయం తెలుసుకున్న వారు ట్రాఫిక్ పోలీసుల మానవత్వానికి సలాం కొడుతున్నారు. శనివారం మధ్యాహ్నం సుమారు 1.15 గంటలకు ఈ ఘటనను గమనించిన ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మి, ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు వెంటనే స్పందించి సిబ్బందితో కలిసి గద్దను జాగ్రత్తగా చెట్టుపై నుంచి దింపారు. గద్ద కాళ్లకు బిగుసుకున్న నిషేధిత మాంజాను తొలగించి అవసరమైన సంరక్షణ అందించారు. దీంతో కొద్ది సేపటిలోనే గద్ద సురక్షితంగా ఎగిరిపోయింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నిషేధిత మాంజా వాడకం పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా మానవులకు కూడా ప్రాణాంతకమని హెచ్చరించారు. ప్రజలు నిషేధిత మాంజా వాడకాన్ని పూర్తిగా మానుకొని, ప్రజా భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ట్రాఫిక్ పోలీసు శాఖ రహదారి భద్రతతో పాటు జీవరక్షణలోనూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న దానికి ఈ ఘటన నిదర్శనమని పేర్కొన్నారు.



# దళితుల ఆత్మ గౌరవాన్ని పెంచాం

ఎత్తిపోతలతో పాటు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టులు పూర్తి చూసి దాదాపు 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు కేసిఆర్ తీవ్ర అన్యాయం చేసి కృష్ణ గోదావరి జిల్లాలను కొండపోచమ్మ రంగా నాయక సాగర్ కు తరలించారని విమర్శించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేసి 300 టీఎంసీల నీళ్లు అందించిన ఈ ప్రాంతమంతా సశ్యామలమయ్యేదని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతున్న అప్పటి మంత్రివర్గంలో ఉన్న సబిత ఇంద్రారెడ్డి పట్టించుకోలేదని విమర్శించారు. వికారాబాద్ నుంచి ప్రవహించే మూసి నది ప్రక్షాళన చేస్తామని నొక్కి చెప్పారు. మూసి పక్కన నివసిస్తున్న నిర్వాహితులకు పక్క ఇండ్ల నిర్మాణం చేసి వారు పిల్లల భవిష్యత్తు కోసం మంచి పాఠశాలలో నిర్మించి అభివృద్ధి చేయాలనీ ప్రయత్నిస్తే కల్వకుంట్ల కుటుంబం అడ్డుకుంటుందని విమర్శించారు. న్యాయపరమైన చిక్కులను దాటు కుంటూ మూసి ప్రక్షాళన చేపడుతామని అన్నారు. మూసి ప్రక్షాళన కోసం కేంద్రము సహకరించడం లేదని విమర్శించారు. గుజరాత్ హర్యానా ఉత్తరప్రదేశ్ లో నదుల ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ మూసి నది ప్రక్షాళన పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. మూసి నది ప్రక్షాళన కోసం కేంద్రం విధులు ఇవ్వకపోతే బిజెపి టిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన దాఖలాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 70,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు ట్రిబుల్ ఆర్ఆర్ ఆర్ కు సాంకేతిక అనుమతులు వచ్చాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కలుపుకొని దాదాపు 360 కిలోమీటర్ల రోడ్డును అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న బీజాపూర్ హైవే అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన బీజాపూర్ హైవే అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు. మన్నెగూడ తాండూర్ రహదారిని అభివృద్ధి చేస్తున్నామని ఏడాదిలో పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టినట్లు తెలియజేశారు. బస్సులో ఉచిత ప్రయాణం వడ్డీ లేని రుణాలు ఇతర సంక్షేమ పథకాలు మహిళలను వరిస్తున్నాయని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం ఇందిరమ్మ చీరలు అందజేస్తామని అన్నారు.

మొదటి విడత కింద నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని మే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలియజేశారు. రైతుల రుణమాఫీ కోసం 25 లక్షల కోట్లు విడుదల చేశామని రైతు భరోస 9 వేల కోట్లు విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. వికారాబాద్ జిల్లా నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తాను వికారాబాద్ నుంచి స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని చేవెళ్ల పరిగి తాండూర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారని అధికారం తమ చేతుల్లో ఉన్న వికారాబాద్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసి తమ నాయకులను గెలిపించుకుంటే పట్టణాలను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. వచ్చే రాబోయే ఎనిమిదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగదని తెలియజేశారు. ఫోన్ టాపింగ్ ఆరోపణలు. దొంగ నోట్ల కేసు ముద్దాయిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ పీత ఎలా అవుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేవెళ్ల తాండూర్ పరిగి ఎమ్మెల్యేలు కాలే యాదయ్య మనోహర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి సర్వే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలి

## మేడ్చల్ సర్వేయర్ వినోద్ కుమార్



**మేడ్చల్, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భూ భారతి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 9న ప్రారంభిస్తున్నారని మేడ్చల్ మండల సర్వేయర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మండల సర్వేయర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, జిల్లా ల్యాండ్ రికార్డ్ సర్వేయర్ ఆదేశాల మేరకు మేడ్చల్ మండలంలో భూభారతి కార్యక్రమాన్ని ఈనెల తొమ్మిదవ తేదీన ప్రారంభిస్తున్నట్లు సర్వే తెలిపారు. ఈ భూభారతి కార్యక్రమం మేడ్చల్ తహసిల్దార్ భూపాల్ కొనసాగుతుందని తెలిపారు. ఈ భూభారతి కార్యక్రమంలో మేడ్చల్ గ్రామంలోని సర్వే నంబర్ 806 గల భూమి నుండి సర్వే పనులు ప్రారంభించి మేడ్చల్ గ్రామ సరిహద్దులను నిర్వహించడమే కాకుండా కండ్లకోయ శివారు, గౌడవెల్లి శివారు గిర్మాపూర గల భూముల హద్దులను నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. ఈ భూ భారతి కార్యక్రమంలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ భూ భారతి కార్యక్రమం ద్వారా మేడ్చల్ మండల తహసీల్దార్ కార్యాలయం పరిధిలోని అన్ని గ్రామాల సరిహద్దులను నిర్ణయిస్తూ ఆయా గ్రామాలలోని పట్టా భూముల సర్వే చేస్తూ అలాగే ఆయా గ్రామాలలో గల పట్టా భూములు, ప్రభుత్వ భూములు, దేవదాయ శాఖ భూములు, వక్ఫ్ బోర్డు భూములు, అసైన్మెంట్ భూములను సర్వే చేయడం ద్వారా రాబోయే కాలంలో భూముల సర్వే విషయంలో, ఆయా గ్రామాల సరిహద్దుల విషయంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఆస్కారం ఏర్పడుతుందని సర్వేయర్ వినోద్ కుమార్ తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ అవగాహన సదస్సు







**తలకొండపల్లి ఫిబ్రవరి 07(జనంసాక్షి):** తలకొండపల్లి దేవకీ గార్డెన్లో శనివారం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయి ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చాంప్లా నాయక్,మోటివేటర్ హన్మంత్ రెడ్డి లు హాజరై ప్రేరణ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు మెలకువలతో కూడిన పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు.పరీక్షల్లో కలిగే ఒత్తిడిని,ఆందోళనను ఎలా ఎదుర్కోవాలో అనే అంశంపై అవగాహన కల్పించారు.విద్యార్థులు తాము చదివింది గుర్తుంచుకోవడానికి మంచి గ్రేడ్ పాయింట్ సాధించడానికి బ్రెయిన్ ఎక్సర్సైజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘం బాధ్యులు పి.ఆర్.టి.యు రాజేశ్వర్ రెడ్డి,అరవింద్ కుమార్,యుటిఎఫ్ విష్ణుమూర్తి,తపసు చుక్క శ్రీనివాస్,మహిపాల్ రెడ్డి,ఎస్.జి.టి.యూనియన్ అంజయ్య, పలు పాఠశాల ఉపాధ్యాయులు,వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నార్సింగి పిఎస్ పరిధిలో తప్పుదారి వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి7(జనంసాక్షి)**



తప్పుదారి డ్రైవింగ్ ప్రమాదకరమని నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సన్‌సిటీ–కాలీమందిర్ దారిలో తప్పుదారి వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇన్‌స్పెక్టర్ జి. హరి కృష్ణ రెడ్డి, ఎస్ఐ పి. మహేందర్ పర్యవేక్షణలో సిబ్బంది చేప ట్టారు. తప్పుదారిలో వెళ్తున్న వాహనాలను ఆపి తనిఖీ చేసి, మోటార్ వాహనాల చట్టం ప్రకా రం కేసులు నమోదు చేసి జరిమా నాలు విధించారు. వాహనదా రులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగా హన కల్పించారు.తప్పుదారి డ్రైవింగ్ ప్రమాదకరమని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్‌లు, సీట్‌బెల్ట్‌లు ధరించి రోడ్డు భద్రతకు సహకరించాలని నార్సింగి పోలీసులు కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని జన్మదిన వేడుకలు

- **దర్వ్యాల అశోక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు**



**తలకొండపల్లి ఫిబ్రవరి 07(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దర్వ్యాల అశోక్ జన్మదిన వేడుకలు మెదక్ పల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి.మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దర్వ్యాల అశోక్ తన జన్మదిన వేడుక లను శనివారం నాయకులు,అభిమానులు,సినీ ప్రముఖుల సమక్షంలో ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కోసి ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు సినీ నటుడు అభినవ్ సర్ధార్,ఆర్‌పి రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ రవి ప్రసాద్,ప్రముఖ యాంకర్ ప్రసన్న దాసు,సీరియల్ నటులు సెల్వరాజ్,పాల్గొని అశోక్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో అభినవ్ సర్దార్ మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చే మంచి వ్యక్తిత్వం అశోక్,దని అన్నారు.అశోక్ కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలోనే కాకుం డా సామాజిక సేవల్లోనూ చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అవసరంలో ఉన్నవారికి నేనున్నాను అంటూ ముందుకు రావడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు.అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామం లోని పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ పల్లి సర్పంచ్ ఆవురుచింతల రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగనాథం గౌడ్,విష్ణ గౌడ్, సత్యనారాయణ, అంజయ్య, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.